క్లుప్తంగా

వెకేషన్ బైబిల్ స్కూల్ శిక్షణా తరగతులు ప్రారంభం



భీమవరంలో వీబీఎస్ శిక్షణ ఇస్తున్న దృశ్యం

సాక్షి, భీమవరం : బాలలు చిన్నతనం నుంచి మంచి మార్గంలో నడవాలని దీనికి వెకేషన్ బైబిల్ స్కూల్(వీబీఎస్) శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని పట్టా దేవరాజ్ అన్నారు. భీమవరం పట్టణంలోని బేతని లూథరన్ చర్చిలో మంగళవారం వీబీఎస్ శిక్షణా తరగతులు ప్రారంభించారు. చర్చి పాస్టర్ యు పుష్పరాజ్ మాట్లాడుతూ బాలలు చిన్నతనం నుంచి ఆపదలో ఉన్నవారికి సహాయపడే గుణం అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో బి శ్యామల, నిర్మల, పి.సుదర్శన్ కుమార్, పి.రతన్, టి.వజ్రమ్మ, బి.సరళ, జి.సోనా, కె.సురేఖ, పి.ఇందిరా, పి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా పల్లాలమ్మ జాతర



మండలంలోని పెదకాపవరం గ్రామంలోని పల్లాలమ్మ అమ్మవారు

ఆకివీడు: మండలంలోని పెదకాపవరం గ్రామంలో పల్లాలమ్మ అమ్మవారి జాతర అంగరంగ వైభవంగా ఆదివారం జరిగింది. అమ్మవారిని గ్రామంలో ఊరేగించారు. ఊరేగింపులో పలు వేషధారణలు, డప్పులు, గరగ నృత్యాలు, సన్నాయి మేళాలు ఆకట్టుకున్నాయి. అమ్మవారికి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయం వద్ద విశేష పూజలు నిర్వహించారు. మూడు రోజుల పాటు జరిగే జాతర సందర్భంగా అమ్మవార్లకు మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్యను పరిష్కరించండి

సాక్షి, భీమవరం : భీమవరం పట్టణం ట్రాఫిక్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన రెహమాన్ మంగళవారం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌ను క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ వేండ్ర వెంకటస్వామి ఉన్నారు.

ఎస్ఈబీ దాడిలో మహిళ అరెస్టు



భీమవరంలో అక్రమ మద్యం కలిగిన మహిళను అరెస్టు చేసిన దృశ్యం

సాక్షి, భీమవరం: గునుపూడిలో అక్రమంగా మద్యం, బీరు బాటిళ్లు కలిగిన ఓ మహిళను అరెస్టు చేసినట్లు ఎస్ఈబీ ఇన్‌స్పెక్టర్ వీవీవీఎస్ఎన్ శర్మ మంగళవారం చెప్పారు. తమకు అందిన సమాచారం మేరకు గునుపూడి అంబేడ్కర్ నగర్‌లో సిబ్బందితో కలిసి దాడి చేసి తాటిపాక శాంతమ్మను అరెస్టు చేసి, ఆమె వద్ద అక్రమంగా ఉన్న 13 బీరు, 13 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. నిందితురాలిని కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించినట్లు తెలిపారు. దాడుల్లో ఎస్సైలు జి.సునీల్‌కుమార్, బి.రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

మహిళ అదృశ్యంపై ఫిర్యాదు

సాక్షి, భీమవరం : ఈనెల 6వ తేదీ నుంచి ఒక మహిళ కనిపించడం లేదని, ఆమె కుటుంబ సభ్యులు మంగళవారం ఫిర్యాదు చేశారు. పట్టణంలోని బంగారం షాపులో పనిచేస్తున్న వ్యక్తిపై అనుమానం ఉందని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వన్‌టౌన్ ఏఎస్సై పి.రామకృష్ణ తెలిపారు.

రంగనాథరాజును కలిసిన డీపీఓ మల్లికార్జునరావు



మాజీ మంత్రి శ్రీరంగనాథరాజును కలిసిన డీపీవో మల్లికార్జునరావు

పెనుగొండ: డీపీఓగా బాధ్యతలు స్వీకరించిన జి.మల్లికార్జునరావు మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజును మర్యాదపూర్వకంగా కలిసారు. మంగళవారం తూర్పుపాలెంలోని క్యాంపు కార్యాలయంలో కలిసి పంచాయతీల అభివృద్ధి, ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై చర్చించారు. పెనుగొండ కార్యదర్శి నరసింహమూర్తి పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు

- ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్
- దిరుసుమర్రులో సీసీ రోడ్డు, సచివాలయం ప్రారంభం



దిరుసుమర్రులో సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం అర్బన్ : సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లులా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం మండలంలోని దిరుసుమర్రు గ్రామంలోని మంగళవారం రూ.10 కోట్లతో సింగరాయపాలెం నుంచి వెంప రోడ్డు వరకు 7 కిలోమీటర్ల సీసీ రోడ్డును, రూ. 40 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస్ మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజల కష్టాలను దృష్టిలో ఉంచుకుని నవరత్నాల పథకాన్ని రూపొందించారన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నాలుగేళ్లలో 98శాతం పైగా అమలు చేసి ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా బలోపేతం చేశారన్నారు. అదేవిధంగా గ్రామాలలో రోడ్లు, డ్రెయినేజీలు నిర్మించడంతో పాటు గ్రామస్తులకు, స్వచ్ఛమైన తాగునీరు, ఇళ్లస్థలాలు ఇచ్చి అభివృద్ధి చేస్తున్నారన్నారు. 2014 – 2019 చంద్రబాబు హయాంలో రోడ్లు వేయకపోవడం వల్లే రోడ్లు దుస్థితి అధ్వానంగా ఉందన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక ప్రతి రోడ్డును అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ ప్రాంతంలో యనమదుర్రు డ్రైయిన్‌పై నిర్మించిన మూడు బ్రిడ్జీలకు అప్రోచ్ రహదారుల నిర్మాణానికి రూ. 36 కోట్లు మంజూరవడమేకాకుండా వాటి డిజైన్‌కూడా అప్రూవ్ అయిందన్నారు. తాడేరు వద్ద మురుగు డ్రెయిన్‌పైన వంతెనకు శంకుస్థాపన చేయడం జరిగిందని పనులు ప్రారంభించాల్సి ఉందన్నారు. సీసీ రోడ్డుకు అవాంతరాలు ఏర్పడినప్పటికీ కాంట్రాక్టర్ త్వరితగతిన నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని కాంట్రాక్టర్‌ను అభినందించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ వేండ్ర వెంకటస్వామి, జిల్లా మండల పరిషత్ ఛాంబర్ సంఘం అధ్యక్షుడు పేరిచర్ల విజయ నరసింహరాజు, ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, జెడ్పీటీసీ కాండ్రేగుల నరసింహరావు, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు గూడూరి ఉమాబాల, ఉభయ గోదావరి జిల్లాల సేవాదళ్ రీజనల్ కోఆర్డినేటర్ వేండ్ర వెంకటస్వామి, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, సర్పంచ్ కోళ్ల బాలకృష్ణ, ఎంపీటీసీలు కేతా నాగమణి, తేలి జోషఫ్ రవికుమార్, అల్లూరి నరసింహరాజు, చిరంజీవిరాజు, యర్రరాజు, వేటుకూరి రంగరాజు, చిలుకూరి సూరిబాబు రాజు, సర్పంచ్‌లు చిల్లే వెంకటేష్, కేతా నాగబాబు, ఆరేటి పెద్దబ్బు, జిల్లా కొండయ్య, కొట్టి కుటుంబరావు, గంటా సుందర్‌కుమార్, నాగిడి నారాయణస్వామి, తిరుమాని ధనంజయ రాజు, నామన మహేష్, పాలపర్తి జోనా తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆరేడులో గడపగడపకు మన ప్రభుత్వం

ఉండి: మండలం ఆరేడు గ్రామంలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు, గ్రామపార్టీ అధ్యక్షుడు ఆలమూరి కృష్ణ తెలిపారు. డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు ఆధ్వర్యంలో మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభించే ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని తెలిపారు.

ఉపాధి పనులపై సామాజిక తనిఖీ గ్రామసభలు

కాళ్ల: మండలంలో ఎన్ఆర్‌జీఎస్ పథకంలో ఇప్పటి వరకు జరిగిన పనులపై సోషల్ ఆడిట్ నిర్వహణపై గ్రామసభలు నిర్వహించనున్నట్లు మంగళవారం ఎంపీడీవో స్వాతి తెలిపారు. మండలంలో 21 గ్రామాల్లో జరిగిన పనులపై ఈనెల 11వ తేదీ నుంచి 16వ తేదీ వరకు ఆయా గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహిస్తామన్నారు. 17వ తేదీన ఇప్పటి వరకు జరిగిన పనులపై మండల కేంద్రమైన కాళ్ల ఎంపీడీవో కార్యాలయం వద్ద సోషల్ ఆడిట్ నిర్వహించనున్నట్లు ఆమె స్పష్టం చేశారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



చెరుకువాడలో రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్, సర్పంచ్ సాంబశివరావు

ఉండి: గ్రామాల అభివృద్ధే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. మంగళవారం ఉండి మండలం చెరుకువాడ మెట్టలంకలో ఏర్పాటు చేసిన జగనన్న లేఅవుట్‌కు రూ.75 లక్షలతో గ్రావెల్‌రోడ్డు నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ కొండవేటి సాంబశివరాజు ఆధ్వర్యంలో పీవీఎల్ శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ జగనన్న లేఅవుట్స్ ద్వారా ఏర్పడుతున్న కాలనీలు ద్వారా గ్రామాల రూపురేఖలు అద్భుతంగా మారిపోతున్నాయన్నారు. ఎన్నో ఏళ్లుగా నిరుపేదలు నిలువ నీడలేకుండా నానా యాతన పడ్డారన్నారు. ఇది గమనించిన ముఖ్యమంత్రి పేదవానికి ఇంటిస్థలం ఇవ్వడంతో పాటుగా ఇళ్లు కట్టుకునేందుకు రుణాన్ని కూడా అందించారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 33 లక్షల పైబడి ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇళ్లు కట్టిస్తున్న ఘనత చరిత్రలో నిలిచిపోతుందన్నారు. దేశంలో ఎక్కడా ఇంత గొప్ప అభివృద్ధి జరగలేదన్నారు. ఇళ్లు కట్టుకొనేందుకు తక్కువ ధరకే మెటీరియల్ ఇవ్వడం, రోడ్లు వేయించడం, తాగునీరు సరఫరా, కరెంట్ తదితర మౌలిక సదుపాయాలు కల్పించి గ్రామాలను అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో కొత్త ప్రాంతాలు ఏర్పడటంతో పాటు గ్రామ పంచాయతీలకు పెద్ద మొత్తంలో ఆదాయం కల్పిస్తున్నాయన్నారు. ఒకే ఇంట్లో ఎన్నో కుటుంబాలు కాపురముండి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న కాలం చెల్లిపోయిందని ఇప్పుడు అందరూ స్వేచ్ఛగా సంతోషంగా ఎవరి ఇంట్లో వారు ఉండే అవకాశాన్ని ముఖ్యమంత్రి కల్పించారని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండవేటి సాంబశివరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కొండవేటి సత్యనారాయణ, ఉప సర్పంచ్ నడింపల్లి వెంకట్రాజు, క్రిష్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్రపాటి అనిత, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి బందెల ప్రమీల, నడింపల్లి కృష్ణంరాజు, గ్రామ కార్యదర్శి కే గోపాలకృష్ణ, వీఆర్వో ఎస్ చిన్నారావు, పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థిని భువనేశ్వరికి అభినందనలు



భువనేశ్వరిని అభినందిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్

భీమవరం అర్బన్: ఇటీవల ప్రకటించిన పది ఫలితాలలో మండల వ్యాప్తంగా అత్యధికంగా 568 మార్కులు సాధించి ప్రథమ స్థానం నిలిచిన కె. భువనేశ్వరిని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అభినందించారు. దిరుసుమర్రు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మంగళవారం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ 500 పైగా మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాఠశాలల అభివృద్ధిలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి నాణ్యమైన విద్య అందించడంతో పేద విద్యార్థులు కార్పొరేట్ పాఠశాలల విద్యార్థులతో పోటీ పడుతున్నారన్నారు. డీసీఎంఎస్ చైర్మన్ వేండ్ర వెంకటస్వామి, ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, ఎంపీపీ పేరిచర్ల విజయనరసింహరాజు, జెడ్పీటీసీ సభ్యులు కాండ్రేగుల నరసింహరావు, ఏఎంసీ మాజీ ఛైర్మన్ తిరుమాని ఏడుకొండలు, సర్పంచ్ కోళ్ల బాలకృష్ణ, ప్రధానోపాధ్యాయులు రాంబాబు తదితరులు ఉన్నారు.

ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానంతో రైతులకు మేలు



మండలంలోని అజ్జమూరు గరువు వద్ద రైస్‌మిల్లుకు చేరిన ధాన్యం

ఆకివీడు: ప్రకృతి వైపరీత్యాలతో రైతులు ఇబ్బందులు పడకూడదని ప్రభుత్వం ధాన్యం కొనుగోలు విధానంలో తీసుకు వచ్చిన నూతన మార్పులు రైతులకు ఎంతో మేలు చేస్తున్నాయి. మండుటెండల్లో కూడా నిమిషానికో విధంగా వాతావరణంలో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. చేతికి అందివచ్చిన ధాన్యం పంటను రైతులు ఒబ్బిడి చేసుకునే తరుణంలో ప్రకృతి విక్రతిగా మారుతోంది. అన్నదాతను ప్రకృతి విపత్తుల నుంచి రక్షించేందుకు ప్రభుత్వం ధాన్యం కొనుగోలులో నూతన విధానంలో కొద్ది మార్పులు తీసుకువచ్చింది. ఇప్పటి దాకా ఆన్‌లైన్ విధానం ద్వారా కొనుగోలు చేస్తున్న ధాన్యం ద్వారా కొద్దిపాటి ఆలస్యం చోటు చేసుకుంటుంది. దీంతో రైతులు వర్షాలకు దొరికిపోతుండటంతో ధాన్యం పాడైపోయే ప్రమాదం ఏర్పడిందని భావించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆన్‌లైన్ విధానంతో పాటు ఆఫ్‌లైన్ విధానాన్ని అమలుజేస్తున్నారు. ఈ విధానం ద్వారా రైతు నేరుగా రైస్‌మిల్లుకు ధాన్యం విక్రయించుకునే అవకాశం ఏర్పడింది. సంబంధిత రైతుతో పాటు, మండల టీంలోని తహసీల్దార్, ఎంపీడీఓ, వ్యవసాయాధికారి, గ్రామ రెవిన్యూ అధికారి, కస్టోడియన్ అధికారి, ఆర్బీకే ఇన్‌ఛార్జి, టెక్నికల్ అసిస్టెంట్ ధృవీకరించాల్సి ఉంది. ధృవీకరణపత్రంతో రైతు భరోసా కేంద్రంలో ఆన్‌లైన్ చేయించుకోవలసి ఉంది. ఈ విధానంతో రైతులు తమ వద్ద ఉన్న ధాన్యాన్ని అయినకాడికి అమ్ముకోవలసిన అవసరం లేకుండా మద్దతు ధరకే మిల్లులకు విక్రయిస్తున్నారు. ఆఫ్‌లైన్ విధానంలో విక్రయించిన ధాన్యంకు కూడా ప్రభుత్వమే 21 రోజుల్లో సొమ్ము చెల్లిస్తోంది. రబీ సీజన్‌లో అత్యధిక దిగుబడులు సాధించిన రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం తీసుకువచ్చిన ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానాలు తమకు ఎంతో మేలు చేస్తున్నాయని రైతులు బాహాటంగా చెబుతున్నారు. ప్రకృతి వికృతి చేష్టల్ని కూడా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎదుర్కొని రైతాంగాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటున్నారని అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

వేసవి సెలవుల్లో విజ్ఞానం పెంచుకోవాలి



వేసవి విజ్ఞాన శిబిరంలో విద్యార్థులు



గ్రంథాలయ వారోత్సవాలకు హాజరైన చిన్నారులు

ఆకివీడు: విద్యార్థులు నిరంతర సాధనతో తమ విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చునని లయన్స్ ప్రతినిధి, అడ్వకేట్ నెల్లి సతీష్ పిలుపునిచ్చారు. స్థానిక మాదివాడ శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం రెండవ రోజు జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సతీష్ మాట్లాడుతూ చదవడం, రాయడం, వినడం ద్వారా మరింత విజ్ఞానం పెరుగుతుందని చెప్పారు. రెండవ రోజు శిక్షణలో కథల పుస్తకాలు చదివించారు. నీతి కథలు బోధించారు. ప్రముఖ రచయిత శరత్ చంద్ర సక్సెస్ మంత్ర కథను పిల్లలకు విన్పించారు. ఉపాధ్యాయుడు కిషోర్ విద్యార్థులకు సంగీతం, జనరల్ నాలెడ్జ్, పొడుపు కథలు చెప్పారు. జబీనా టీచర్ మ్యాథ్స్‌లో మెళకువలు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అడ్వకేట్, రచయిత పుచ్చకాయల బ్రాహ్మాజీ ఆర్థిక సహకారంతో 50 పుస్తకాలు, 50 పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకురాలు పార్వతి తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ ఆవశ్యకతను తెలుసుకోండి

ఉండి: ప్రతి ఒక్కరూ గ్రంథాలయాల ఆవశ్యకతను తెలుసుకోవాలని గ్రంథాలయ మాజీ అధికారి ముదునూరి మహంకాళిరాజు అన్నారు. గ్రంథాలయ వేసవి శిక్షణా తరగతుల్లో భాగంగా మంగళవారం ఉండి శాఖాగ్రంథాలయంలో విద్యార్థులకు కథలు, పొడుపు కథలు చదివి వినిపించారు. అలాగే పుస్తకాల ఆవశ్యకత, వాటి ద్వారా లభించే జ్ఞానం వంటి వాటిపై విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలతో పాటు గ్రంథాలయ అధికారి జేవీ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

11న సబ్ జూనియర్ వాలీబాల్ క్రీడాకారుల ఎంపిక

సాక్షి, భీమవరం: సబ్ జూనియర్ వాలీబాల్ రాష్ట్ర జట్టు ఎంపికలో భాగంగా ఈ నెల 11వ తేదీన భీమవరంలోని డీఎన్నార్ కళాశాల ఆవరణలో జిల్లాస్థాయి క్రీడాకారుల ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి జీవీ పవన్‌కుమార్‌రాజు చెప్పారు. మంగళవారం ఆయన భీమవరంలో విలేకరులతో మాట్లాడుతూ 11వ తేదీన మధ్యాహ్నం మూడు గంటలకు నిర్వహించే ఈ ఎంపిక పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు 2007 జనవరి ఒకటో తేదీ తరువాత జన్మించి ఉండాలన్నారు. ఇతర వివరాల కోసం సెల్ 97041 02444, 63035 78996, 98669 38122 నంబర్స్‌కు సంప్రదించాలని పవన్‌కుమార్‌రాజు కోరారు.

నేటినుంచి క్రైస్తవ ఉజ్జీవ సభలు

ఉండి: మండలంలో సెయింట్‌పాల్స్ లూథరన్ చర్చి ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీ నుంచి 12వ తేదీ వరకు క్రైస్తవ ఉజ్జీవ మహాసభలను నిర్వహిస్తున్నట్లు చర్చి కార్యదర్శి, సభల కన్వీనర్ చిట్టూరి జోషి తెలిపారు.చర్చి ఆవరణలో ప్రతి రోజు రాత్రి 7 గంటల నుంచి నిర్వహించే ఈ సభలను స్థానిక పేరిష్ పాస్టర్ రెవరెండ్ మానుకొండ ప్రసన్న ప్రారంభిస్తారని అన్నారు. సభలకు బ్రదర్ పీ జేమ్స్(వేట్లపాలెం),రెవరెండ్ సీహెచ్ సంతోష్‌రెడ్డి(రాజమండ్రి) ప్రత్యేక ప్రసంగికులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. ప్రతి రోజు చర్చి యూత్ ప్రత్యేక గీతాలను ఆలపించి దేవుని మహిమపరుస్తారని తెలిపారు. ఉండి పరిసర ప్రాంతాల నుంచి విశ్వాసులు పెద్ద ఎత్తున హాజరు కావాలని జోషి తెలిపారు.

ఇద్దరు వ్యక్తుల అరెస్ట్

సాక్షి, భీమవరం : భీమవరం వన్‌టౌన్ పరిధిలోని జాతీయ రహదారిపక్కన ఒక యువతితో వ్యభిచారం చేయిస్తున్న ఇద్దరు వ్యక్తులను మంగళవారం అరెస్ట్ చేశామని సీఐ ఎ.శ్రీను తెలిపారు. వారి వద్ద నుంచి రూ.1500, ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నామన్నారు.

13 నుంచి హనుమాన్ చాలీసా పోటీలు

పోడూరు: మండలంలోని జిన్నూరు లో ఈ నెల 13,14 తేదీల్లో శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ చాలీసా పోటీలు, భద్రాచలం శ్రీసీతారాముల ఉత్సవ విగ్రహాల రథయాత్ర, ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు జున్నూరు గ్రామ ప్రముఖులు, సొసైటీ చైర్మన్ డీటీడీసీ బాబు తెలిపారు. మంగళవారం అభయాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో విలేకర్లతో మాట్లాడుతూ గ్రామంలో 22 దేవస్థానాల కమిటీలు ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పోటీలు, రథయాత్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో వాకా శ్రీనివాసరావు, ఆచంట వెంకట సుబ్బారావు, అల్లూరి వెంకట సుబ్బరాజు, పీఎస్ ప్రతాపరాజు, భూపతి రాజు చిన్న సూరి, జి సూర్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

13న జాతీయ లోక్ అదాలత్

పాలకొల్లు సెంట్రల్: ఈ నెల 13న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని, కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.వరలక్ష్మి కోరారు. మంగళవారం స్థానిక కోర్టు ఆవరణలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె మాట్లాడారు. చర్చల ద్వారా పరిష్కరించే కేసులను కక్షిదారులు ఈ లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చన్నారు.

ఆంజనేయునికి ప్రత్యేకాలంకరణ



పాలకొల్లు సెంట్రల్: స్థానిక గాంధీబొమ్మల సెంటర్‌లో ఉన్న శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఈ నెల 14న హనుమద్ జయంతి పురస్కరించుకుని ఆలయంలో సామూహిక సహస్రనామార్చన పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు ఎం.శ్రీనివాస్ తెలిపారు. భక్తుల రద్దీని బట్టి ఉదయం 7.30, 9.30 గంటలకు రెండు బ్యాచ్‌లుగా అలాగే రాత్రి 7 గంటలకు మూడో బ్యాచ్‌గా సహస్రనామ పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

జేవీకే–4 స్టాక్ పాయింట్‌ను పరిశీలించిన ఏపీసీ



స్టాక్ పాయింట్‌ను పరిశీలిస్తున్న ఏపీసీ శ్యాం సుందర్

వీరవాసరం : స్థానిక ఎంఆర్‌కే ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన జేవీకే- 4 స్టాక్ పాయింట్‌ను ఏపీసీ శ్యాంసుందర్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే విద్యా సంవత్సరానికి గాను విద్యార్థులందరికీ పాఠశాల ప్రారంభం రోజునే జేవీకే కిట్లు అందిస్తారన్నారు. దీనిలో భాగంగా ప్రతి మండలానికి ఒక స్టాక్ పాయింట్ ఏర్పాటు చేయడం జరిగిందని స్టాక్ పాయింట్లలో పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, షూస్, సాక్సులు, బ్యాగులు, యూనిఫాం వంటి వస్తువులను భద్రపరిచేందుకు ఏడు గదులను సిద్ధంగా ఉంచామన్నారు. వాటిలో ఈ వస్తువులను ముందుగా భద్రపరిచి పాఠశాలల వారీగా లెక్కించి అందజేయడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు మండలానికి పాఠ్యపుస్తకాలు, షూస్ యూనిఫారమ్స్, సాక్సులు, వచ్చాయని ఎంఈవో దీవి నాయకుడు తెలిపారు. డీవైఈఓ శ్రీరామ్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.ప్రభామంజరి, సీఆర్‌పీలు పాల్గొన్నారు.

బీజేపీతో మందకృష్ణ చేతులు కలపడం శోచనీయం

తాడేపల్లిగూడెం (టీఓసీ): కర్ణాటకలో జరగుతున్న ఎన్నికల్లో మందకృష్ణ మతతత్వ బీజేపీ పార్టీ తరుపున ప్రచారం చేయడం ఎంత వరకు సబబు అని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు చీకటి మిల్లి మంగరాజు ప్రశ్నించారు. పట్టణంలోని వీకర్స్ కాలనీలో మంగళవారం మాలమహానాడు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మంగరాజు మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో మందకృష్ణ నోటా కు ఓటు వేయమంటే రాష్ట్రంలో ఉన్న మాలలందరు వైఎస్సార్ సీపీకే ఓటు వేశారన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విజయానికి కృషి చేసినట్లు తెలిపారు. మతతత్వ పార్టీ బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో సైతం బీజేపీ పార్టీతో పాటుగా భజరంగ్‌దళ్, ఆర్ఎస్ఎస్ శ్రేణులు ఎస్సీలపైన, దళితులపైన దాడులు చేస్తుంటే మందకృష్ణ మాత్రం తన స్వార్ధ ప్రయోజనాల కోసం బీజేపీతో చేతులు కలపడం శోచనీయం అన్నారు. రాష్ట్రంలో మాదిగ సోదరులు ఎవ్వరూ మందకృష్ణ మాట వినవద్దని విజ్ఞప్తి చేశారు. మాల, మదిగలు ఐక్యంగా ఉంటేనే రాజ్యాధికారం సాధ్యమన్నారు. ఈ సమావేశంలో అనురాజ్, బాలకృష్ణ, రామచంద్రం, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని శిక్షించాలి

వీరవాసరం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అఖిల భారతీయ యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు గొలగాని సత్యనారాయణ డిమాండ్ చేశారు. కారుమూరి ఒక మంత్రి హోదాలో ప్రజలకు సేవ చేస్తుండగా కావాలనే దురుద్దేశంతో టీవీ5 యాంకర్ మూర్తి, టీడీపీ నాయకుడు పట్టాభి నోటికి వచ్చినట్లు దుర్భాషలాటం అత్యంత హేయమైన చర్య అని అన్నారు. వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ వీరవాసరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో పాలకొల్లు యాదవ సంఘం మండల అధ్యక్షుడు భోగేశ్వరరావు, పెర్కిపాలెం సర్పంచ్ కందుల వెంకటేశ్వరరావు, బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్ గుండుబోయిన శ్రీనివాస్ యాదవ్, మాజీ సర్పంచ్ పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

యూపీఏ సమావేశం

పాలకోడేరు: వేండ్ర సుబ్బరాజుపాలెంలో ఏసుక్రీస్తు ప్రార్థనా మందిరం శామ్ బాబు చర్చిలో పాలకోడేరు మండల యూపీఏ సర్వసభ్య సమావేశం, సేవకుల చర్చా వేదిక ఆరాధన జరిగింది. ఈ ఆరాధనకు రాష్ట్ర నాయకులు మేడిది జాన్సన్, జిల్లా నాయకులు ప్రేమ్ కుమార్, డేవిడ్ రాజు, తిమోతి రాజుగారు జాన్సన్, ప్రేమ్ కుమార్, కాళ్ల, పాలకోడేరు, భీమవరం, వీరవాసరం, ఆచంట, పెనుమంట్ర, ఆకివీడు, ఉండి, గణపవరం తదితర మండలాలు జిల్లాలోని అనేక మండలాలు నాయకులు పాల్గొన్నారు. జాన్సన్ మాట్లాడుతూ ఒకరి ఎడల ఒకరు ప్రేమ కలిగి ఉండాలిన్నారు. సహనము కలిగి ఉండాలని, సమాధానము కలిగి ఉండాలని తెలిపారు. పాలకోడేరు మండల యూపీఏ అధ్యక్షుడు గోపే సాల్మన్ రాజు, పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.